## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కరీంనగర్ కలెక్టర్ కర్ణన్



2లో

మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
మంగళవారం | 18 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6

# కల్వర్టు భూమిని ఆక్రమణదారుల నుంచి రక్షించాలి

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ నాగరాజుగౌడ్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రగుడు-వెంకటాపూర్ రెండవ బైపాస్ రోడ్డులోని ముష్టిపల్లి సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు సమీపంలోని భూముల ను కొంతమంది రియాల్టర్లు కబ్జా చేసి అమ్ముకుంటున్నారని 10వ వార్డు కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ముష్టిపల్లి చెరువు అలుగు దూకి వరద వస్తుండడంతో రోడ్డు మధ్యలో కల్వర్టు నిర్మించారని, వర్షాలు కురిసిన సమయంలో నీరు ముష్టిపల్లి చెరువు అలుగుదూకి కల్వర్టు గుండా చంద్రంపేటలోని కొత్త చెరువులో కలుస్తుందని తెలిపారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కల్వర్టు భూమిని ఆక్రమించుకుని విక్రయాలు సాగిస్తున్నారని, చెరువు నీరు కల్వర్టు నుంచి పోకుండా మట్టిని అడ్డుగా పోసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. దీంతో నీరు చెరువులోకి పోకుండా ముష్టిపల్లిలోని రాజీవ్ నగర్ ప్రాంతాల్లో చేరి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుం దని నాగరాజుగౌడ్ పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి కల్వర్టు స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి రక్షించి, చెరువు నీటిని యధావిధిగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.







# ప్రజావాణి దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## కరీంనగర్ కలెక్టర్ కర్ణన్



కరీంనగర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులపై సత్వరం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 209 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకోర్చి వారి సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవడానికి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల మిగతా 2లో..

# జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలి

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్

## జర్నలిస్టుల స్థలాల కోసం సంతకాల సేకరణ

2లో



## గుండెపోటుతో పాత్రికేయుని మృతి



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్ ): సీనియర్ పాత్రికేయులు వడ్లకొండ శ్రీనివాస్ (45) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. గత కొన్ని సంవత్సరాలనుండి శ్రీనివాస్ పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. శ్రీనివాస్ అకాల మరణం పట్ల జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరునగరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ద్యావర సంజీవరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరునగరి శ్రీనివాస్, కోశాధికారి రేనికుంట శ్రీనివాస్లు పాత్రికేయుని మృతి పట్ల సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, శ్రీనివాస్, సంజీవరాజులు మాట్లాడుతూ పాత్రికేయునిగా శ్రీనివాస్ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్. జయపాల్, ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు గుర్రం చంద్ర శేఖర్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కళాశ్రీ గుండేటి రాజు, రవీందర్ రావు, కాంతరావు, శ్రీనివాస్ రావు, మాకు రాజలింగం, చింత రోజా, ఆముద లింగారెడ్డి,శ్రీనివాస్, మానే రవీందర్, మహేంద్రనాథ్, సాగర్, పెండెం మహేందర్, కిషోర్, మోహన్ రావు తదితరులు శ్రీనివాస్ మృతిపట్ల సంతాపం తెలిపారు.

### ప్రజావాణి దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా మొత్తం 209 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పోరేషన్ కు 22, కరీంనగర్ రూరల్ కార్యాలయానికి 15, కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 13 ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 159 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, శిక్షణ సంయుక్త కలెక్టర్లు నవీన్ నికోలస్, లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సిఈఓ ప్రియాంక, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే క్రమబద్ధీకరించాలి జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ

శంకరపట్నం మనం న్యూస్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టక ముందే ప్రభుత్వం తక్షణమే క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ 2019లో నియమితులైన 9,530 పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కాలం మూడు సంవత్సరాలు దాటిన క్రమబద్ధీకరించకపోవడం శోచనీయమన్నారు. ప్రతి గ్రామంలో పని చేస్తున్నా పంచాయతీ కార్యదర్శులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురియై విధులు నిర్వహిస్తున్నారన్నారు. నాలుగేళ్ళు గా శిక్షణను కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.పంచాయతీ కార్యదర్శులు నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టక ముందే వారిని వెంటనే క్రమబద్ధీకరించాలని ఆయన తెలిపారు.కార్యదర్శుల సేవలను గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గొప్ప సంకల్పంతోనే మాలధారణ

### ఎమ్మెల్యే చందర్

### హనుమాన్ దీక్షపరులకు అన్నదానం



గోదావరిఖని, ఏప్రిల్ 17 (మనం న్యూస్): దేవుని మీద అపారమైన నమ్మకంతో... భక్తితో... కుటుంబం, సమాజ సంక్షేమం కోసం మాలధారణను స్వీకరించడం ఒక గొప్ప సంకల్పమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.సోమవారం గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయంలో హనుమాన్ దీక్ష పరులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ ముఖ్యఅతిథిగా హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ కోదండ రామాలయం మహిమాన్విత ఆలయంగా ఎంతో పేరుగాంచిందన్నారు. ప్రతినిత్యం ఎంతోమంది భక్తులు వచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఈ తరుణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సకల



వసతులను ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాదు మాలధారణ దారులు ఒక గొప్ప సంకల్పంతో దీక్షను స్వీకరిస్తారని, వారి సంకల్పానికి ఎటువంటి అవాంతరాలు కలగకుండా నెరవేరాలని ఆయన కోరారు. దీక్ష తీసుకోవడం అనేది పూర్వజన్మ సుకృతం అని, దీక్ష తీసుకోవడం వలన భక్తి మార్గంలో పయనించడంతో స్వార్థపూరిత ధోరణులు తొలగిపోతాయని, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే భావన కలుగుతుందని ఒక దీక్షపరునిగా నాకు తెలుసునని వివరించారు. దీక్ష వేసుకున్నప్పుడు కలిగే ప్రయోజనాలతో సమాజంలో ఒక ఉన్నతమైన జీవితాన్ని పొందడం జరుగుతుందని తెలిపారు.అలాగే హనుమాన్ పెద్ద జయంతి వరకు హనుమాన్ దీక్ష పరులకు ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని తమ సొంత ఖర్చులతో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్, కార్పొరేటర్ అడ్డాల గట్టయ్య, నాయకులు నారాయణ దాసు మారుతి,అడప శ్రీనివాస్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపిపికి సమ్మె నోటీసులు అందించిన పంచాయతీ కార్యదర్శులు



కోనరావుపేట, ఏప్రిల్ 17 (మనం న్యూస్): తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 28వ తేదీ నుంచి సమ్మె బాట పట్టనున్నట్లు పేర్కొంటూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ కు సోమవారం సమ్మె నోటీసును అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అనిల్, శ్రీకాంత్, సాయి, అభిలాష్, కరుణాకర్, రజిత, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17 (మనం న్యూస్): జిల్లాలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆరోగ్య మహిళా కార్యక్రమ కార్యచరణపైవైద్య,స్త్రీ శిశు సంక్షేమ శాఖ, యంపిడిఓలు, వైద్యాధికారులు మున్సిపల్ కమీషనర్లతో కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మంగళవారం చల్లూరు, చొప్పదండి, కరీంనగర్లోని బుట్టిరాజారాం కాలనీలోని ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమాలను ఐకెపి, మెప్మా సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలని, కార్యక్రమం గురించి మహిళలకు అవగాహనను కల్పించాలని సూచించారు. మహిళాసిబ్బందితో వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు అత్యున్నత వైద్య సేవలు అవసరం ఉన్నవారిని జిల్లా ప్రధాన ఆసుపత్రికి పంపించాలని సూచించారు. ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని టెంటు, మంచినీరు, కూలర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సిఈఓ ప్రియాంక, మెప్మా పిడి రవీందర్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, స్త్రీశిశు సంక్షేమ అధికారి సబితా కుమారి, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ప్రభుత్వ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలి

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్

### జర్నలిస్టుల స్థలాల కోసం సంతకాల సేకరణ

కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 17 (మనం న్యూస్): అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతి రెడ్డి, బండోజు శ్రీకాంత్లు డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజెఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై, సంతకాలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ అనేక సార్లు



స్థానిక మంత్రితో పాటు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రతి సమావేశం, సభల సందర్భంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్లతో పాటు ఇతర మంత్రి వర్గ సభ్యులు ప్రకటించడమే కానీ, దాని ఆచరణలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం జర్నలిస్టులు చేసిన కృషిని కొనియాడుతూ పలు సందర్భాల్లో చెప్పిన కెసిఆర్, జర్నలిస్టులను ఆదుకోవడానికి మాత్రం ముందుకు రాకపోవడం దురదృష్టకరమని తిరుపతిరెడ్డి, శ్రీకాంత్లు వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరుణాకర్రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపూరావ్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, జయేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వెంకటరమణ, జాయింట్ సెక్రటరీలు నరేష్, రవితో పాటు జిల్లాలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శాసమండలి చీఫ్‌విఫ్‌ను ఘనంగా సన్మానించిన బొద్దుల



పెద్దపల్లి, ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ స్వగ్రామం తెలుకుంట గ్రామానికి నూతనంగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీఫ్‌విప్ తానిపర్తి భానుప్రసాద్‌రావును సాదరంగా ఆహ్వానించి సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ మాత్రృమూర్తి బొద్దుల లక్ష్మీ ఈసందర్భంగా మాట్లాడుతూ మన జిల్లాకు చెందిన భానుప్రసాద్‌రావు శాసనమండలి చీఫ్‌విప్‌గా నియమితులవడం మంనదరికి గర్వకారణమని వారిని నియమించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

### పెద్దపల్లి ఏడీ సత్యనారాయణ

పెద్దపల్లి, ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి): పెద్దపల్లి టౌన్ రెండవ పరిధిలో మంగళవారం ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు మరమ్మత్తుల కారణంగా పెద్దపల్లి బస్టాండ్ ఏరియా, శాంతినగర్, ఎఫ్‌సీఐజి కాలనీ, హనుమాన్‌నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పెద్దపల్లి సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం. సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## రంజాన్ కానుకల పంపిణీ



రామగిరి,ఏప్రిల్ 17 మనం న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్,బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు అందించే రంజాన్ కానుకలను రామగిరి మండలం సెంటినరి కాలనీలో పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు,జెడ్పీటీసీ మదరబోయిన శారధ,వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి,మండల పార్టీ అధ్యక్షుడు శంకేసి రవీందర్,చేతుల మీదుగా ముస్లిం సోదరులకు,మహిళలకుయ చీరలు, లాల్చీ పైజామలు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ అధికారికంగా నిర్వహిస్తున్నా రని, ప్రతి పండుగకు ఆయా వర్గాలకు ప్రభుత్వ కానుకలు అందజేయడం గొప్పవిషయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ధర్మల రాజసంపత్, రైతుబంధు అధ్యక్షుడు మేదరబోయిన కుమార్‌యాదవ్,సర్పంచులు ఫోరం అధ్యక్షుడు పాశం ఓదెలు,కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇబ్రహీం, సర్పంచులు అల్లం పద్మ,తిరుపతి,గంట పద్మ,బడికల విజయ,మైదం కుమార్,ఎంపీటీసీలు మెడ గోని ఉమా,మారగోని కరుణ,మల్లేపల్లి సుకన్య, రవీందర్, నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో అవార్డును అందుకున్న

# సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయితీ

**-క్లీన్ అండ్ గ్రీన్ గ్రామ పంచాయితీ విభాగంలో 3వ స్థానం**

**-డిల్లీలోని విజ్ఞాన భవన్‌లో ప్రశంసా పత్రం**

**-రూ.50లక్షల నగదు బహుమతి అందజేత**

పెద్దపల్లి, ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా మరో ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డును ఎలిగేడు మండలంలోని నుస్తులాపూర్ గ్రామపంచాయతీ స్వీకరించింది. క్లీన్ అండ్ గ్రీన్ గ్రామ పంచాయతీ విభాగంలో నుస్తులాపూర్ గ్రామ పంచాయతీ జాతీయస్థాయిలో మూడవ స్థానంలో నిలిచి అవార్డును సాధించింది. సోమవారంన్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచి సుల్తాన్‌పూర్ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, పంచాయతీ కార్యదర్శి వినోత్ కృష్ణలతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, కేంద్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా షీల్డ్, ప్రశంసా పత్రం, రూ.50లక్షల నగదు అవార్డును స్వీకరించడం జరిగింది. ఈఅవార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, కమీషనర్ హన్మంతరావు,




డిప్యూటీ కమీషనర్‌లు, జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి, మండల పంచాయతీ అధికారి వెన్నపురెడ్డి అనిల్‌రెడ్డి, ఈ-పంచాయతీ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ (ఎస్‌పీఎం) రాజయ్య, ఈ-పంచాయతీ ఆపరేటర్ సుకం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సంతకాల సేకరణకు

## విజయవంతం చేయండి

**ఈనెల 19న జర్నలిస్టుల సంతకాల సేకరణ**

**టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**





పెద్దపల్లి, ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించే జర్నలిస్టుల సంతకాల సేకరణను విజయవంతం చేయాలని డిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుంక మహేష్‌లు సోమవారం ఒక ప్రకటలో పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలను ఇవ్వాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఈనెల 19 బుధవారం జర్నలిస్టుల సంతకాల సేకరణ చేపడుతున్నామని, జిల్లాలోని జర్నలిస్టులు, మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛంధంగా తమ వంతు సంఘీభావం తెలిపి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆప్రకటనలో కోరారు.

## బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



పెద్దపల్లి, ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగాధర గ్రామానికి చెందిన మేడి రాజయ్యకు గత కొద్ది రోజుల క్రితం తాటిచెట్టుపైనుండి ప్రమాదవశాత్తు కాలుజారి పడడంతో కాలికి తీవ్రగాయాలు కాగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈవిషయాన్ని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి దేవేందర్‌గౌడ్ ద్వారా సమాచారం అందించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైవిషయాన్ని బీసీ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశంగౌడ్ తక్షణమే స్పందించి ఆసుపత్రి ఖర్చుల కొరకు రూ.15వేల రూపాయల చెక్కును సోమవారం పెద్దపల్లి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారుల సమక్షంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి అందుకున్నారు. తనకుతక్షణ సహాయం అందించడానికి తోడ్పాడునందించిన సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం సభ్యులకు మరియు ఆర్థిక సహాయం అందించిన బీసీ కార్పొరేషన్ చైర్మన్ బర్ర వెంకటేశంగౌడ్, లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్‌లకు మేడి రాజయ్యగౌడ్ మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వెంగల్ రాజాగౌడ్, పెద్దపల్లి జిల్లా వేగోళం శంకర్‌గౌడ్, కాల్వ శ్రీరాంపూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి రత్నాపూర్‌లో

## కంటి వెలుగు కార్యక్రమం

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు

రామగిరి,ఏప్రిల్ 17 మనం న్యూస్ : రామగిరి మండలం ర త్నాపూర్ గ్రామపంచాయతీలో తేదీ 18-04-2023 నుండి 03-05-05-2023 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేయటం జరుగుతుందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యే ప్రజలు ఆధార్ కార్డు,మొబైల్ నెంబర్ తప్పకుండా వెంట తీసుకుని రావాలని,శనివారం,ఆదివారం రోజులలో సెలవులు ఉంటాయని ఆమె తెలిపారు.



ప్రజావాణిలో దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి): ప్రజా వాణి దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సం గీత సత్యనారా యణ జిల్లా అధికా రులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణలతో కలిసి ప్రజల నుండి (39)అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజలను మోసం చేస్తోన్న

# మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

ఇల్లందకుంట, ఏప్రిల్ 17 (మనం న్యూస్): ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చక కాలయాపన చేస్తూ ప్రజలకు మోసం చేస్తోన్న కేంద్రం లోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు సిపిఐ ప్రజల వద్దకు సిపిఐ అనే నినాదంతో ప్రారంభించిన ప్రజా చైతన్య యాత్ర సోమవారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను సైతం అమలు పరచడం లేదన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజలపై రెండు రకాల దాడులు జరుగుతున్నాయని మత విద్వేషాలు రెచ్చగొడుతూ మైనార్టీలు, దళితులను అణచివేస్తున్న పాలకులు, సంఘ్ పరివార శక్తులు దేశ ప్రజల మధ్య విభజన తీసుకువస్తున్నాయని ఆరోపించారు. దేశాన్ని పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థగా మారుస్తున్నారని దుయ్యబట్టారు. సంపదలను అదానీకి దోచిపెట్టడంలో మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా నిమగ్నమైందని వెంకటరెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయడంలో మోడీ ప్రభుత్వం ముందుందని ఎల్ఐసి లాంటి సంస్థలను అప్పనంగా ప్రైవేటీకరణ చేస్తుందని దుయ్యబట్టారు. ఏకపక్ష నియంతృత్వ పాలనను సామ, దాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తూ ఎమ్మెల్యేలను ఆకర్షించి దేశంలో తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టి తమ ప్రభుత్వాలను ఏర్పరుచుకున్న బిజెపి దిగజారుడు రాజకీయాలకు తెరలేపిందని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ పేద ప్రజల నడ్డి




విరుస్తుందని పెట్రోల్ డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరను శరవేగంగా పెంచుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తుందన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఆసరా పింఛన్ ఇవ్వాలని ధరణి పోర్టల్ లో నెలకొన్న తప్పులను మాన్యువల్ గా తయారుచేసి సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి మర్రి వెంకటస్వామి, నాయకులు మంద పవన్, గుంటి వేణు, సదానందం, వెన్న సురేష్, మండల కార్యదర్శి మాదారపు రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికునికి

## 10 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



రామగిరి,ఏప్రిల్ 17 మనం న్యూస్ : సోమవారం సెంటనరీ కాలనీలో ముడిమడుగుల శ్రావణ్ కుమార్ ప్రమాదశాత్తు చనిపోగా గతంలో జేఎంఎస్ కంపెనీ ఏ ఎల్పిలో కాంట్రాక్టర్ మోలుమురి శ్రీనివాస్ దగ్గర పనిచేసేవాడు అప్పుడు కాంట్రాక్టు కార్మికులకు వ్యతిగత ప్రమా ద బీమా వారి కుటుంబలను ---దృష్టిలో ఉంచుకొని చేపించడం జరిగింది. కొన్ని నెలల క్రితం సుద్దాల గ్రామం చెన్నూరు మండలం ముడి మడుగుల శ్రావణ్ కుమార్ చనిపోగా అతనికి రావలసిన ఇన్సూరెన్స్ డబ్బులు ఇన్సూరెన్స్ ఏజెంట్ రామిడి నితిన్ ద్వారా పెంచాల మురారి రావు అడ్వకేట్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి పదిలక్షల రూపాయల ఇప్పించడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబం చాలా పేద కుటుంబమని, చెన్నూరు నుండి సెంటినరీ కాలనీకి వలస వచ్చిపనిచేసే వాడని తెలిపారు. మాలాంటి వారి కోసం మా కుటుంబాన్ని ఆదుకున్న కాంట్రాక్టర్ శ్రీనివాస్,ఇన్సూరెన్స్ కంపెనీ ఏజెంట్ రామిడి నితిన్, మురారి అడ్వకేట్,మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డికి మా కుటుంబం అంత రుణపడి ఉంటదని వారు అందించిన సహాయం మర్చిపోలేని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ ,మల్లక్క,సమ్మయ్య,కొట్టి స్వామి పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన కార్యదర్శులు



వీణవంక-ఏప్రిల్17 (మనం న్యూస్): మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యద ర్శులు రెగ్యులరైజేషన్ తో పాటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల ఎంపీడీఓ కార్యాల యంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

ఉచిత కోచింగ్ సదుపాయాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ రవి గౌడ్

### విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత శిక్షణను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి స్టడీ సర్కిల్ లో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆయన సోమవారం మజ్జిగను పంపిణి చేశారు. అనంతరం మాట్లాడుతూ బిసి స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు రావడానికి బిసి విద్యార్థి సంఘం తరపున కృషి చేశామని, మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని మంజూరు చేశారని తెలిపారు. బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న రవి గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జ్ ఇల్లందుల ప్రకాష్, పట్టణ అధ్యక్షులు రుద్రవేణి సుజిత్ కుమార్, బిసి స్టడీ సర్కిల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల

## హుండీ ఆదాయం రూ.21.28 లక్షలు



ఇల్లందకుంట, ఏప్రిల్ 17 (మనం న్యూస్):అపర భద్రాదిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవా ల సందర్భంగా 21లక్షల 28వేల 150 రూపాయల ఆదాయం సమకూరింది. సోమవారం ఆలయంలోని 34 హుండీలను లెక్కించగా ఈ నగదుతో పాటు మిశ్రమ బంగారం 18 గ్రాములు, మిశ్రమ వెండి 320 గ్రాములు వచ్చినట్లు దేవాదాయ శాఖ కరీంనగర్ జిల్లా పరిశీలకులు పి.సత్యనారాయణ, ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు, గత సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన ఆదాయం 17 లక్షల 30 వేల 297 రూపాయలు కాగా ఈ ఏడాది 3 లక్షల 97 వేల రూపాయలు అధికంగా సమకూరినట్లు తెలిపారు. ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ దంసాని తిరుపతి, అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధరాచార్యులు, శ్రీరామ సేవా సమితి, శ్రీ కల్కి సేవా సమితి భక్తుల ఆధ్వర్యంలో ఉదయం తొమ్మిది గంటలకు 34 హుండీలను తెరిచి మధ్యాహ్నం రెండు గంటల వరకు లెక్కించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జమ్మికుంట, ఏప్రిల్ 17 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన నరిగే అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం మృతుని కుటుంబాన్ని జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పొనగంటి రాము, గుత్తి ప్రతాప్, నీరటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



ఇల్లందకుంట, ఏప్రిల్ 17 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేయించుకుని ఉచిత కంటి అద్దాలను పొందాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, ఎంపీటీసీ సభ్యులు తెడ్ల ఓదేలు, డాక్టర్ దివిజ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, రాజు, ఆప్తమాలజిస్ట్ రవికిరణ్, హెల్త్ అసిస్టెంట్ రవీంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శి ఎల్ కృష్ణ, రాజశ్రీ, అరుణ, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, శ్రీలత, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ సిబ్బందిపై మున్సిపల్ కమిషనర్ ఫైర్



జమ్మికుంట, ఏప్రిల్ 17 (మనం న్యూస్)ః శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జమ్మికుంట మున్సిపాలిటీలో చెత్త సేకరణలో మాత్రం సిబ్బంది నిర్లక్ష్యం కనబడుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సిబ్బందిపై మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని గాంధీ చౌక్ కృష్ణ కాలనీ ఎంప్లాయిస్ కాలనీ లలో పర్యటించిన ఆయన తడి చెత్త పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని గుర్తించి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన సిబ్బందికే అవగాహన లేకుండా పోయిందన్నారు. వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రోడ్లపై చెత్తాచెదారం వేయకూడదని ముఖ్యంగా డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు చెత్త చెదారం వేయకూడదని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. పట్టణంలోని తోపుడు బండ్ల మీద వ్యాపారం నిర్వహించే పలువురు చెత్తను నడిరోడ్లపై వేస్తున్నారని అలాంటివి ఇక ముందు కొనసాగితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చారిత్రాత్మకం

## మే 10న హైదరాబాద్‌లో కృతజ్ఞత సభ

## ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ కాంతం

కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 17 (మనం న్యూస్)ః హైదరాబాద్ నడిబొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర సృష్టించారని ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. సోమవారం నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర సచివాలయానికి ఈనెల 30 అంబేద్కర్ పేరు పెడుతున్నారని, మే 2న సచివాలయంలో ఏర్పాటు చేసిన అమర వీరుల స్థూపాన్ని ఆవిష్కరించనున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలనే కేసీఆర్ అమలు చేస్తున్నారని, దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు తెలంగాణ వైపు చూస్తున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్తోపాటు ఇతర పార్టీల అధ్యక్షులు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇంతటి బారీ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారా, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి పాలకులు అమలు చేస్తున్నారా, ప్రజా స్వామ్య పద్ధతిలో పాలన చేస్తున్నారా అని ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటు, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం, అమరుల స్థూపం ఏర్పాటు



చేసినందుకు గాను మే 10వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద, జూన్ 10న కరీంనగర్ జిల్లా కేంద్రంలో కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు కాంతం తెలిపారు. ఈ నెల 19 నుంచి ఉమ్మడి జిల్లాలో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సముద్రాల అజయ్. గజ్జల ఆనందరావు, కలెక్టపెల్లి శంకర్, షుక్రుద్దిన్, బొంకూరి సురేందర్, అవారు లత, కోండ్ర ఇంపత్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

ఇల్లందకుంట, ఏప్రిల్ 17 (మనం న్యూస్ )ః పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇల్లంద కుంట మండలంలోని పంచాయితీ కార్యదర్శులు సోమవారం ఎంపిడిఓ వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్బంగా పంచాయితీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ జూనియర్ పంచాయతి కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలన్ని సర్వీసు కాలంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతి కార్యదర్శులను అందరినీ జెపిఎస్‌లు గా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్ లో భాగంగా పరిగణించాలన్నారు. మరణించిన జూనియర్ పంచాయతి కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు దాసారపు అంకుస్, ఇంగ్లే రాజు తో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి

## మైత్రి గ్రూప్ ఎండి సుజన్‌రావు



కరీంనగర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్)ః ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని మైత్రి ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ సుజన్ రావు అన్నారు. కరీంనగర్ 52వ డివిజన్ ముకరంపురలో మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి సౌజన్యంతో ఆరిఫ్ జాబ్రీ, సవేరా టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పండ్లు తినిపించుకుని ఉపవాసాన్ని విరమించారు. అనంతరం సుజన్‌రావు మాట్లాడుతూ హిందూ, ముస్లిం ఐక్యతకు మారుపేరుగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరవీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సవేరా ఆరిఫ్ జాబ్రీ, కంకణాల విజయేందర్ రెడ్డి, మిత్ర మండలి సభ్యులు గుర్రం రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, కరీమ్, అయూబ్ ఓ సామా, అంజర్ లాల, ముస్తీ, అలిముద్దీన్. మాజీ కార్పొరేటర్ లింగంపల్లి శ్రీనివాస్, సవేరా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాలి

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

## విద్యార్థులకు కరాటే బెల్టులు, సర్టిఫికెట్ల ప్రదానం

కరీంనగర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్)ః విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించిన పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్టులు, సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత అవసరమో, వారి దేహధారుడ్యం, మానసికోల్లాసం కోసం క్రీడలకు అంతే ప్రాధాన్యతనివ్వాలన్నారు. క్రీడలు విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయన్నారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ కనబరచిన వారిని పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో పాఠశాలలో నిర్వహింపబడిన 2వ దశ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు వివిధ స్థాయిల బెల్టులను ప్రదానం చేసినట్లు, త్వరలో వారికి మూడవ దశ శిక్షణ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా 28 మంది



విద్యార్థులకు ఆరెంజ్ బెల్ట్, నలుగురు విద్యార్థులకు గ్రీన్ బెల్ట్, ఒకరికి బ్లాక్ బెల్ట్‌తో పాటు ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ వనంత్ కుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో రబీలో వరి ధాన్యం కొనుగోలుకు

# 353 కేంద్రాలు ఏర్పాటు

## కరీంనగర్ కలెక్టర్ కర్ణన్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17 (మనం న్యూస్): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2022-23 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2022-23 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టవలసిన ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని వచ్చే రైతుల కొరకు షామియానా, మంచినీరు, కూర్చీలను ఏర్పాటు చేయాలని, దాన్యాన్ని ఎఫ్ఎక్యూ ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు వెంటనే పూర్తిచేయా లన్నారు. కోనుగొలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన నాటి నుండి మిల్లులకు తరలించే వరకు పగడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని త్రాగునీరు, షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కొలువలు సంబంధించిన వివరాలను ట్యాబ్ లో ఎంట్రి ఏరోజు కారోజు పూర్తిచేయాలని ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎవైన సంఘటనలు సంబంవించి నట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి వెంటనే తీసుకువేళ్లాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి దాన్యం తరలింపులా లారీల కొరత ఏర్పడకుండా చూడాలని, లారీలు సరిపోనట్లయితె డిసిఎం, ట్రాక్టర్లను వినియోగించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడిక్లినర్లు, తేమశాతం కొలుచు మిషన్ లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మిల్లర్లు ఎఫ్ఎక్యూ ప్రమాణాల విషయంలో ఇబ్బందులు సృష్టించరాదని, కేంద్రాల నుండి వచ్చే ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ మాట్లాడుతూ జిల్లాలో గత రబీ సీజన్ లో 3,02,668 మెట్రిక్ టన్నుల వారి ధాన్యం వచ్చిందని ఈ రబీ సీజన్‌లో 4,52,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేయడం జరిగిందని దానికి అనుగుణంగా జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు 353 కొనుగోలు కేంద్రాలు ఇందులో ఐకేపి 56, పిఎసిఎస్ 245, డిసిఎంఎస్51, హాక 1 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ఒక కోటి 13 లక్షల గన్ని సంచులు అవసరం కాక ప్రస్తుతం 65 లక్షల గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు, లక్ష గన్ని సంచులు రైస్ మిల్లుల నుండి , 5 లక్షల గన్ని సంచులు చౌక ధరల దుకాణముల నుండి సేకరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, పౌరసరఫరాల శాఖ అధికారి సురేష్, డియం సివిల్ సప్లై శ్రీకాంత్, పిడి డిఆర్డిఓ శ్రీలత, సహకార శాఖ అధికారి శ్రీమాల, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగరావు, జనరల్ సెక్రెటరీ కరుణాకర్, వివిధ శాఖల అధికారులు, లారి అసోసియెషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బ్లాక్ పంచాయతీ అవార్డుల్లో

### తిమ్మాపూర్ మండలానికి రెండో స్థానం

### ప్రశంసా పత్రం ఒక కోటి 75 లక్షల నగదు బహుమతి అందజేత

తిమ్మాపూర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్): నానాజీ దేశముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులో 9 విభాగాల్లో అత్యుత్తమ పనితీరు కనబరచినందుకు తిమ్మాపూర్ మండలం జాతీయ స్థాయి బ్లాక్ పంచాయతీలో రెండవ బహుమతిని సాధించింది. సోమవారం న్యూ ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో కేంద్ర ప్రభుత్వం జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలానికి జాతీయస్థాయి బ్లాక్ పంచాయతీలో రెండవ స్థానంలో నిలిచింది. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్ చేతుల మీదుగా షీల్డ్, ప్రశంసా పత్రంతో పాటు కోటి 75 లక్షల రూపాయల నగదు అవార్డును తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవో రవీందర్ రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణానికి,ఆరోగ్యానికి మేలు చేసే

# సేంద్రియ కూరగాయలు మాత్రమే పెంచండి

రామగిరి,ఏప్రిల్ 17 మనం న్యూస్ : రామగుండం-3 ఏరియా ఓసి-1 రెమిడియేషన్ ప్లాన్‌లో భాగంగా సింగరేణి యాజమాన్యం మెడికల్ క్యాంప్ లను,స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలను అందిస్తున్నదని,జూలపల్లి పన్నూరు నాగేపల్లి ముల్కలపల్లి రత్నాపూర్ గ్రామవాసులు ఈ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సోమవారం ఉదయం 10:30 గంటలకు సెంటినరీలోని ఆఫీసర్స్ క్లబ్ లో పెరటితోటలు మిద్దెతోటలలో సేంద్రియ కూరగాయల సాగు గురించి మిద్దెతోటల నిపుణులు తుమ్మేటి రఘోత్తమరెడ్డి తో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఆర్జీ-3 జియం టి.వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 జియం మాట్లాడుతూ పెరడులేని ఇళ్లు గతంలో ఉండేవి కావని,మార్కెట్‌లో కూరగాయలు దొరకడం మొదలుయినాక పెరళ్లు కనుమరుగయ్యాయని,కాని మార్కెట్‌లో లభించే కూరగయాలు ఆకుకూరలలో క్రిమి సంహారకాలు అధికంగా ఉండి కాన్సర్ లాంటి జబ్బులు వస్తున్నయని తెలిపారు.ప్రజలకి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామనీ అన్నారు. అలాగే మిద్దెతోట నిపుణుడు రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ రెండు దోసెల మట్టి దోసెడు ఎరువు విత్తనాలు ఉంటే ఎక్కడైన పెరటి తోట పెంచవచ్చునని,ఇంటికి సరిపోయే కూరగాయలు పండించుకోవచ్చని,నగరాలలో మిద్దెలపై కుండీలలో కూడా ఈ విధంగా కూరగాయలు పండిస్తున్నారని,ఇలా పెంచుకుని క్రిమిసంహారకాలు లేకుండా పండిన కూరగాయలతో ఆరోగ్యంగా ఉండాలని,పిల్లలకు విష ఆహారం తినిపించవద్దని,సోంతగ సేంద్రియ కూరగాయలు పండించి అందించడం మంచిదని,వీటి వలన పర్యావరణం పచ్చదనం పెరుగుతుందని,ఏ విధంగా మిద్దెతోటలలో సేద్యం చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జి.రఘుపతి,యస్ఓటు జియం,టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, యం నరేందర్,సియంఓఎ అధ్యక్షుడు,శ్రీదేవి సేవా అధ్యక్షురాలు, అల్లం పద్మ,పన్నూరు సర్పంచ్,షఫీ పర్యావరణాధికారి,రమేష్,పిఓ యస్ యమ్మెస్ ప్లాంట్,కర్ణ ఫారెస్ట్రీ డిజియం,సత్యనారాయణ,క్వాలిటీ మేనేజర్,సేవా సభ్యులు,హార్టికల్చర్ కాలేజి విద్యార్థులు పాల్గొన్నారు.




## గోప జిల్లా అధ్యక్షులుగా అమరేందర్ గౌడ్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ కంచర్ల అమరేందర్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గోపా రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు గౌడ్, రాష్ట్ర బాధ్యులు రామ్మోహన్ గౌడ్, మీరయ్య గౌడ్, సాయి వేణు గౌడ్ లు హాజరయ్యారు. అనంతరం గోప రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన బాడికి ఎన్నికలు నిర్వహించగా కంచర్ల అమరేందర్ గౌడ్ తన ప్యానెల్ ఎన్నికల అధికారికి సమర్పించగా, ఎదుటివారి నుండి ఎలాంటి పానల్ రానందున ఎన్నికలు ఏకగ్రీవం అయినట్టు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా కంచర్ల అమరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వికృతి లక్ష్మీనారాయణ గౌడ్, కోశాధికారిగా పదిరె బాలా గౌడ్ ఉపాధ్యక్షులుగా పాముల దేవయ్య గౌడ్, జిల్లాల శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి అంజ గౌడ్, బుర్ర శ్రీనివాస్, గౌడ్ తీగల మల్లికార్జున్ గౌడ్, ఆరుగురు కార్యనిర్వాహక కార్యదర్శులు, ఆరుగురు సంయుక్త కార్యదర్శిగా, ముగ్గురు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా నియమిస్తున్నట్టు ఎన్నికల అధికారి , గోప రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర గాని శ్రీనివాస్ గౌడ్, పరిశీలకులు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అమరుగాని నరసయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నికల పరిశీలకులు సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ బత్తిని సత్యనారాయణ గౌడ్ లు ప్రకటించారు. అనంతరం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కంచర్ల అమరేందర్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నూతన కమిటీతో గోప అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోశాధికారి, సిరిసిల్ల జిల్లా గోపా అడ్వైజరి మెంబర్స్ గుగ్గిళ్ళ జగన్ గౌడ్, ఎల్లమ్మ లక్ష్మణ్ గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, ప్రముఖ న్యాయవాది చెక్కిళ్ల మహేష్ గౌడ్, నాయకులు పాకాల శంకర్ గౌడ్, కందుకూరి దేవదాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆసాముల సమ్మె విరమించే దిశగా

## అధికారులు చర్యలు చేపట్టాలి

### పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 17 (మనం న్యూస్): సమ్మె చేపట్టిన ఆసాముల సమస్యలు పరిష్కరించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి ఆసాముల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేసి కార్మికులకు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసాములకు రావలసిన పింజర డబ్బుల అందించడంలో ప్రభుత్వ అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఆ సాములు సమ్మెకు వెళ్లాల్సి వస్తోందన్నారు. తక్షణమే ఆసాముల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నక్క దేవదాస్, గుండు రమేష్, సబ్బని చంద్రకాంత్, బేజిగం సురేష్, కంది మల్లేశం, కనగంటి ఆంజనేయులు, గడ్డం రాజశేఖర్, సందుపట్ల పోచమల్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.